తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
21 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



## ఆసక్తి గల యువతకు అగ్ని వీర్ పరీక్షల కోసం
# 90 రోజులో ఉచిత శిక్షణ

○ ఫిబ్రవరి 23 లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలి ○ కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :**
జిల్లాలో ఆసక్తి గల యువతకు అగ్ని యూపిహెచ్ఎస్ పరీక్షల సన్నద్ధం అయ్యేందుకు వీలుగా 90 రోజుల పాటు శారీరక ,లిఖిత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని యువతకు సైన్యంలో చేరే అర్హత సాధించేందుకు "అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం - 2026" కార్యక్రమ ద్వారా అగ్నివీర్ అభ్యర్థులకు పూర్తి స్థాయి శారీరక లిఖిత పరీక్షల శిక్షణ అందిస్తున్నామని, ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షల అవగాహన, రాత పరీక్ష కోచింగ్, గ్రౌండ్ ప్రాక్టీస్, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆసక్తిగల యువత ఫిబ్రవరి 23 లోపు తమ పేర్లు ఉచిత శిక్షణ కోసం రిజిస్టర్ చేసుకోవాలని, ఫిబ్రవరి 25న దరఖాస్తు చేసుకున్న వారికి మెడికల్ పరీక్షల నిర్వహించి శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఒకటి నుంచి మే 31 వరకు శిక్షణ నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని వీరి వయస్సు 17.5 నుండి 22 మధ్యలో ఉండాలని అన్నారు.శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, శిక్షణ తరగతులు, గ్రౌండ్ ప్రాక్టీస్, స్టడీ మెటీరియల్ అందించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత తేదీలలో రుద్రమదేవి స్టేడియం, సెంటెనరీ కాలనీ, రామగిరి నందు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు,పదవ తరగతి మెమో,రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని మరిన్ని వివరాలకు 9573688952,9949725997,8106807784 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు
## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :**
విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో సి.డబ్ల్యు. ఎస్.ఎన్ విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులను శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 17న హైదరాబాద్ లోని దోమలగూడ లో ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సి.డబ్ల్యు.ఎస్.ఎన్ (సి డబ్ల్యు ఎస్ ఎన్) విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 20 మంది సి.డబ్ల్యు.ఎస్.ఎన్ విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారని అన్నారు.జూలపల్లి మండలానికి చెందిన బడుగు సందీప్ జిగ్ జాగ్ వాకింగ్ లో 1వ బహుమతి , కమాన్ పూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎడునూరి పౌర్ణమి చెస్ పోటీలో 1వ బహుమతి, రొంపికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కటకం శ్రీరామ్ చరణ్ పరుగుపందెంలో 1వ బహుమతి, మ్యూజికల్ చైర్ లో 2వ బహుమతి, జిగ్‌జాగ్ వాకింగ్ లో 2వ బహుమతి సాధించారు.విజేతలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి శారద ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి జి.శారద, ఐఈ కోఆర్డినేటర్ జి. కవిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరిలోనే సెగలు పుట్టిస్తున్న
# ఎండలు

పలుచోట్ల 35 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**
రాష్ట్రంలో భానుడు అప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఫిబ్రవరి మూడో వారానికే ఎండలు మండుతుండటంతో జనం బెంబేలెత్తుతున్నారు. పలు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలు దాటేశాయని, గురువారం నుంచి ఎండ తీవ్రత మరింత పెరగనున్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా నిజామాబా ద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉం టుందని, ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ యెల్లో అలెర్ట్ జారీ చేసింది.

## ఆస్థి కోసం సహోదరుని పై
# హత్య ప్రయత్నం చేసిన అన్న..

○ తెల్లవారుజామున కత్తితో దాడి ..
○ ముగ్గురికి తీవ్ర గాయాలు..
○ నిందితున్ని అరెస్ట్ చేసిన గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు..

వార్తా మెయిన్ పేజీలో



## హాకా రైతు సేవా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణరావు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :**
ఓదెల మండలం గుండ్లపల్లి,సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవా కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.తదుపరి యాజమాన్యలకు శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా హాకా కేంద్రాల నిర్వాహకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, కర్రె కవిత, మీ స,త్యనారాయణ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిశ్రమ పరిరక్షణకు
# కార్మికులు ఉద్యమించాలి..

బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి పరిశ్రమ భవిష్యత్తుకు సింగరేణి కార్మికులు చైతన్యం కావాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు.యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఎంఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి..ఆహ్వానం పలికారు.జీడీకే.5 ఓసీపీ జనరల్ అసిస్టెంట్ బెల్లంకొండ ముత్యంరావు, జీడీకే.1వ గని జనరల్ అసిస్టెంట్ వేముల శ్రీనివాస్ బీఎంఎస్‌లో చేరారు.రామగుండం కేంద్ర కార్యాలయం గోదావరిఖని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య హాజరయ్యారు.

మిగతా 2లో

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య



**పెద్దపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యశుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష ను, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మరియు అడిషనల్ కలెక్టర్ ( రెవిన్యూ ) వేణు లను మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది.ఈ సందర్భంగా వారు చైర్మన్ నూగిల్ల మల్లయ్యకి శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్,టి పి ఎస్ వినయ్,అకౌంటెంట్ నాగవేణి పాల్గొన్నారు.

# ఆరోగ్య లక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో

## అంగన్వాడి పిల్లలకుయూనిఫామ్ పంపిణీ చేసిన

### గ్రామ సర్పంచ్ కర్ర విజయ- భగవాన్ రెడ్డి



**వీణవంక ఫిబ్రవరి 20 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్-2 శుక్రవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ కర్ర విజయ-భగవాన్ రెడ్డి పాలకవర్గం చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు,పాలు,పౌష్టికాహారం, బాలామృతం,కురుకురేలను అందిస్తూ,మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని,గర్భిణీ మహిళలు,బాలింతలు,పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని, అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకొని ,ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని,ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని శాల్వా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి -రాజు,వార్డు సభ్యులు వడ్డేపల్లి సుజాత,పోతుల శ్రీలత,పోతుల వనజ, ఉయ్యాల నాగరాజు,అంబాల అనిల్, గుంటి తిరుపతి,అంగన్వాడి టీచర్ కట్ట సరిత,ఆయా లక్ష్మి,గర్భిణీలు, బాలింతలు,ప్రీస్కూల్ పిల్లలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి భాధ్యతలు చేపట్టిన చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్,వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పురపాలక సంఘం లో నూతనంగా ఏర్పడిన పాలక వర్గ మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి శుక్రవారం ఉదయం 11.00 గంటలకు అర్చకుల సమక్షములో వేద మంత్రాలతో మధ్య పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమము లో పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి రమేష్, జంబోజు శ్రీమతి సమ్మయ్య, వేముల లక్ష్మి సమ్మయ్య , యేల్లంకి వంశీధర్, కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, వోడ్నాల ప్రవళిక, తోకల మల్లేష్, ఎమ్మెస్ రెడ్డి, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు సేవలు అభినందనీయం

### కాటేపల్లి నరేందర్ కు పార్టీ న్యాయం చేస్తుంది

### పభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి

**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20(జనంసాక్షి):** నిజామాబాద్ మున్సిపల్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కాటేపల్లి నరేందర్ రెడ్డి చేసిన సేవలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు భూమా మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన మున్సిపల్ స్థానిక ఎన్నికల అభ్యర్థుల గెలుపు ఓటమిల విషయంపై చర్చించడం జరిగిందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాటేపల్లి నరేందర్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ మేయర్ పదవి కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకోవడం ఆనందంగా ఉందని, రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సాధించి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని కూడా కైవసం చేసుకుంటుందని ఆయన ప్రభుత్వ సలహాదారుడికి భరోసా కలిగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవలు చేసిన వారికి కచ్చితంగా పార్టీ బాధ్యతలు అప్పగించి న్యాయం చేస్తుందని కాటేపల్లి నరేందర్ రెడ్డికి హామీ ఇస్తున్నట్లు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, కాటేపల్లి రాహుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గంగుల కమలాకర్‌కు లేదు

### నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము, ధైర్యం లేకుండా పోయిందని, తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక, పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం రోజున గుగ్గిలపు రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉపయోగించలేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం, దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని, ఇది ఆయన సిగ్గుమాలినతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిల్లపు ఇంటిపై, వాసాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని, భయపడ్డారన్నారు. గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో, దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్ళపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి



కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని, నీలాగా భూమాఫీయాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని, ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మానుకొని మూసుకొని కూర్చొని ఉండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నమనీ, ఈ సవాలుకు నువ్వు కట్టుబడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపించు, నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశాం, కేవలం డబ్బుకు నీ ఎంగిలి మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

## ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం కేంద్రం లోని ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి చేతులకి పంపించేశారు ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి పేద మహిళల కోసం తీసుకువచ్చిన గొప్ప పథకమని అర్హులైన మహిళలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచిం చారు ఈ కార్యక్రమంలో, బిజెపి మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్ ,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారం సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ,జిల్లా కౌన్సిల్ నెంబర్ మెరుగు అంజాగౌడ్,సరోజా ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు బీజేపీ నాయకులు శ్రీనివాసరావు, మెంగని మహేందర్,పున్నం అనిల్,రాంగోపాల్,కళ్యాణ్,స్థానిక ఉపస ర్పంచ్ విజయ్ వార్డు సభ్యులు వేణుగోపాల్, సంజీవ్, నరేష్ పాల్గొన్నారు.

## బొమ్మేనలో వరి వంగడాల పైన రైతులకు శిక్షణ

**కథలాపూర్, ఫిబ్రవరి 20(జనం సాక్షి)**కథలాపూర్ మండలం లోని బొమ్మేన గ్రామ రైతు వేదిక ఆఫీస్ లో వ్యవసాయ శాఖ ,ఏ టి ఎమ్ ఏ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ,మండల వ్యవసాయ అధికారి యోగితా ఆధ్వర్యంలో నూతన వరి వంగడాల పైన రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగాముఖ్య అతిథి గా వచ్చిన ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ (ఎమ్ ఎస్ సి ప్లాంట్ బ్రీడింగ్ జనటిక్స్) మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను సాగు చేయాలని రైతులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో బొమ్మెన గ్రామ సర్పంచ్ చిందం సుధాకర్, ఉపసర్పంచ్ పిడుగు తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ నాగరాజు బొమ్మెన గ్రామ రైతులు ,ఏ ఈ వో కే.మౌనిక పాల్గొన్నారు.



## డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన

### ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు



**బోధన్, ఫిబ్రవరి 20 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల ఉచిత డయాలసిస్ రక్త మార్పిడి కేంద్రాన్ని శుక్రవారం రోజున ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు సందర్శించారు. రక్త మార్పిడి చేసుకున్న రోగులకు ఆరోగ్య ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని వారి ఆరోగ్య పరిస్థితిని వారికి అడిగి తెలుసుకు న్నారు. డయాలసిస్ పేషెంట్లకు అవసరమైన మందులను రాసి ఇచ్చి వారికి సూచనలు చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ఉస్మానియా ఆసుపత్రికి రావాలని సూచించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. రోగులకు ముఖ్యంగా మంచినీరు అధికంగా త్రాగడం వల్ల ఆయాసము దమ్ము వస్తాయని మంచినీరు తక్కువ మోతాదులో తీసుకోవాలని తెలిపారు. అలాగే ఉప్పు తక్కువగా వాడాలని అధిక మోతాదులో వాడడం వల్ల కిడ్నీలపై అధిక భారం పడుతుందని ఉప్పు తక్కువగా వాడాలని సూచించారు. మందులు సక్రమంగా సరి అయిన సమయంలో వేసుకోవాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి నుంచి వచ్చిన వారిలో వైద్యులు విజేత, డాక్టర్ రాథోడ్ లతో పాటు ఉచిత డయాలసిస్ బోధన్ కేంద్రం నిర్వాహకులు క్లస్టర్ మేనేజం కళ్యాణ్, వినోద్ తదితరులు ఉన్నారు.

## రంగనాయక సాగర్ నీటిని విడుదల చేయాలని

### వినతి అందించిన సర్పంచులు

**ముస్తాబాద్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గన్నెవారిపల్లె, సేవల్ తండా, తెర్లుమద్ది, గండ్లచెప్పేట, సర్పంచులు రేసు రఘు, భుఖ్య సరిత రవి, బైతీ దుర్గవ్వ నవీన్, జంగిటి అంజయ్య, ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా భారీ నీటిపారుదల శాఖ అధికారి ఈ ,ఈ, వేణు బాబుకు కలిసి మండలంలో ఉన్నటువంటి రైతుల సమస్యలను వివరించి రాబోయే రోజులు చాలా ఎండలుపరితంగా ఉంటాయి దాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా గురించారు. త్వరలోనే మూడు గ్రామాలకు నక్క వాగు నుండి నీటిని విడుదల చేస్తే రైతాంగానికి ఎంతో మేలు చేసినలుగుతారని ఈ ఈ, గారికి వినతి పత్రం ద్వారా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వివరించారు



# నిజామాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ సరికొత్త



## మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉమారాణి

**నిజామాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** నగర పాలక సంస్థలో సరికొత్త అధ్యాయం మొదలైంది. నిజామాబాద్ నగర మేయర్‌గా ఉమారాణి అత్యంత వైభవంగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మరియు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడు తూ.. అవినీతి రహిత పాలనే మా లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా పనిచేస్తుంది. నిజామాబాద్ పట్టణాన్ని అవినీతికి తావులేకుండా, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతాం. గతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు ఇవాళ మేయర్ పీఠాన్ని అప్పగించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిజామాబాద్‌ను అభివృద్ధికి మారుపేరుగా నిలుపుతాం, అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ, కార్యకర్తల కష్టానికి, ప్రజల ఆశీస్సులకు దక్కిన గౌరవం ఇది అని కొనియాడారు. నిజామాబాద్ నగరం నా సొంత గడ్డ. ఇక్కడి ప్రతి గల్లీ సమస్య నాకు తెలుసు. ప్రభుత్వ సాయంతో, నిధుల కొరత లేకుండా చూస్తా.. మౌలిక సదుపాయాల కల్పనలో నిజామాబాద్‌ను అగ్రగామిగా నిలబెడతాం. ఇక్కడ కేవలం పాలన మార్పు మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే మార్పు వస్తుంది," అని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూస్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా పాలన ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా మేయర్ పనిచేయాలని సూచించారు. మౌలిక వసతులు: రోడ్లు, డ్రైనేజీ మరియు తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సమిష్టి కృషితో మంత్రివర్గం మరియు స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో నిజామాబాద్ కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని స్పష్టం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేయర్ ఉమారాణి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుని నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, కార్పొరేటర్లు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

### ఎల్వోసి అందించిన కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి



**ఆర్మూర్, ఫిబ్రవరి 20 (జనంసాక్షి):** ఆర్మూర్ మం డలం గోవింద్ పెట్ గ్రామానికి చెందిన రోహిత్ రానా 14 సంవత్సరాల బాలుడు ఇటీవలే అనారోగ్యం తో బాధ పడుతూ సర్జరీ కోసం నిమ్స్ ఆస్పత్రిలో చేరికైనారు .సహాయ నిమి త్తం ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నియోజక పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి విన్నవి ంచారు. స్పందించిన వినయ్ రెడ్డి సీఎం సహాయ నిధి నుండి నిజా మాబాద్ జిల్లా ఇంచార్జి, మంత్రి సీతక్క ద్వారా మంజూరైన రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసి కాపీని ఇంచార్జి వినయ్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని వారి కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందించారు.

# పదేళ్ల పూడికకు మోక్షం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డు, బాపూజీ నగర్ లో గత 10 సంవత్సరాలుగా మురికి కాలువలు పూడికతో నిండిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. శుక్రవారం జెసిబి యంత్రంతో పూడికతీత పనులను ప్రారంభించి కాలువలను శుభ్రం చేయించారు. ఈ పనులను ఉపసర్పంచ్ రఫీక్ సోహెల్, 12వ వార్డు సభ్యుడు గోడిసెల లింగస్వామి దగ్గరుండి పర్యవేక్షించారు. పదేళ్ల పూడికకు మోక్షం కలగడంతో బాపూజీ నగర్ వాసులు సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ తో పాటు పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జెసిబి సాయంతో ముళ్ళ పొదల తొలగింపు



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ ఆమ్లెట్ విలేజ్ ములకలపల్లి లో జెసిబి సహాయంతో జంగిల్ కటింగ్ పనులను జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్, ఉపసర్పంచ్ గద్దం రాజ మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమీనాభాను, స్థానిక వార్డు సభ్యులు పులి ప్రవళిక లక్ష్మణ్, గాజుల సతీష్, తాళ్లపల్లి శ్రీనివాస్, బొల్లంపల్లి కుమార్, పులి కోటేష్, గ్రామ ప్రజలు, మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఊదరి శ్యామ్ మృతి బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ( జనంసాక్షి) :** బీఆర్ఎస్ కార్యకర్త ఊ దరి శ్యామ్ మృతి బాధాకరమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి శ్యామ్ మృతి చెందగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఊదరి శ్యామ్ అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసి అశ్రు నివాళులు అర్పించారు. ఊదరి శ్యామ్ లాంటి కార్యకర్తను కోల్పోవడం బాధగా ఉందని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ మరియు లారీలు పట్టివేత

**కథలాపూర్, ఫిబ్రవరి 20(జనం సాక్షి)** కథలాపూర్ మండల పరిధి లోని బొమ్మెన గ్రామ శివారులో నుండి అక్రమంగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్ లను ఒండు లారీలను జిల్లా విజిలెన్స్ మరియు పోలీస్ వారు సంయుక్తంగా పట్టుకొని, విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్టి టిప్పర్ డ్రైవర్ లు మరియు యజమానుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలిపినారు.

## అంగన్వాడీలో అక్షరాభ్యాసం అన్నప్రసన్న కార్యక్రమం



**ముత్తారం ఫిబ్రవరి 20(జనంసాక్షి )** ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో అంగన్వాడీ పాఠశాలలో అక్షరాభ్యాస,అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఓడేడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి చేతుల మీదిగా చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్స్ అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు ఆటాపాటలతో అర్థమయ్యేలా బోధించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాలను సకాలంలో పిల్లలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్, వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ రజిత తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పనులు, పథకాలను పరిశీలించిన

## సాలూర మండల ప్రత్యేక అధికారిని పద్మ



**బోధన్, ఫిబ్రవరి 20 ( జనంసాక్షి ) :** సాలూర మండలంలోని పలు పనులను, పథకాల పనితీరును గురువారం సాలూరు మండల ప్రత్యేక అధికారిని పద్మ పరిశీలించారు. మొదట మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన ఆమె వసతులపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని పాఠశాలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్వయంగా తిని పరిశీలించారు. మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న పౌష్టికారాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యాన్ని వైద్యాధికారి రాజ్యుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ రాజీ మంజుష, వైద్యాధికారి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, ప్రిన్సిపల్ మహేశ్వరి, ఏపీఎం సాయిలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగ వేణి, ట్రాన్స్ కో ఎఈ కళ్యాణ్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ రామ్ యాదవ్, మిషన్ భగీరథ ఎఈ రోహిత్, పంచాయతీ రాజ్ ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి



**ముస్తాబాద్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం కేంద్రంలోని గ్రామ చావడి వద్ద మేజర్ గ్రామ పంచాయతీ ఈవో రమేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ అభివృ ద్ధి కోసం పాటుపడాలి సహకరించాలి గ్రామంలో ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేటువంటి బాధ్యత నాపై ఉంది మీారందరూ నాకు మీ సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోయే అవకాశం ఉంటుంది. కాబట్టి కేంద్రం నుండి రాష్ట్రం నుండి అదనంగా నిధులు తీసుకొచ్చి ముస్తాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని ముస్తాబాద్ పట్టణ ప్రజలను యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాళ్ల విజయ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు గ్రామ వివిధ సంఘాల గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కుర్నాపల్లిలో ప్రారంభమైన

## రేణుక తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు



**ఎడపల్లి, ఫిబ్రవరి 20 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో రేణుకా తల్లి విగ్రహ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ మేరకు గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా రేణుక తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను నిర్వహిం చను న్నారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన ల భాగంగా యజ్ఞంను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, సర్పంచ్ పరిగె సాయిలు, గాంధారి హనుమంతు రెడ్డి, పరశురాం గౌడ్, అశోక్ గౌడ్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ లోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో షీ టీం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ, మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్, లిగుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని,వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద, షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ ,హెడ్ మాస్టర్ పద్మశ్రీ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# నాలుగవ రోజుకు చేరిన వార్డు సభ్యుల శిక్షణ

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణలో భాగంగా నాలుగవ రోజైన శుక్రవారం,మహిళా శిశు సంక్షేమంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సీఈవో కె నరేందర్ మాట్లాడుతూ, గర్భిణీ మహిళల బాలింతల ఆరోగ్యం కొరకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని, వేధింపులు గృహింస వల్ల ఇబ్బందుల పడే మహిళలు ఆడపిల్లల సంక్షేమం కొరకు సఖి సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని,అనాధ పిల్లల కోసం హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని, ఆడ పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా ఉన్నత చదువులు చదివిపించాలని శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉపసర్పంచులు వార్డు సభ్యులకు తెలిపారు.గ్రామాలలో ప్రతి వార్డు స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి గ్రామపంచాయతీ ద్వారా వాటిని పరిష్కరించుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావు ,మండల పంచాయతీ అధికారి మౌనిక ,అదనపు సిడిపిఓ, అంగన్వాడీ సూపర్వైజర్లు ,సంబంధిత పంచాయతీ ,కార్యదర్శిలు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత



- పేదింటి ఆడబిడ్డ వివాహానికి పెళ్లి కానుక అందించిన ఐతరాజుపల్లి యువ నాయకులు వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్
- వై కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువగల పెళ్లి బోల్లు వితరణ

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ దండవేణి శాంత కుమార్తె దండవేణి సంధ్య వివాహం ఈ నెల 25వ తేదిన ఉండగా విషయం తెలుసుకున్న ఐతరాజుపల్లి యువనాయకులు వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ వై కే ఫౌండేషన్ సంస్థని ఆశ్రయించి వై కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయల విలువ గల పెళ్లి బోల్లు ఆ కుటుంబానికి అందజేసి బాసటగా నిలిచారు.ఈ సందర్భంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహానికి చేయూత అందించే ఒక గొప్ప అవకాశం రావడం చాలా సంతోషం గా ఉందని నేను అడిగిన వెంటనే నాపై నమ్మకం ఉంచి స్పందించి అండగా నిలిచిన వై కే ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బోల్లు అందజేశారు.వై కే ఫౌండేషన్ సభ్యులకు ఆడబిడ్డ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక వార్డు సభ్యులు దాసరి రమ్యరెడ్డి, కొత్తూరి నవతా - సత్యనారాయణ, ఐతరాజుపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈర్ల మల్లయ్య,కల్వల కనుకయ్య, గ్రామస్తులు దండవేణి స్వామి, సతీష్,యువకులు అరవింద్, అమరేందర్,నవీన్,శ్రీకాంత్,రాహుల్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యం!!

- రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ జాగృతి!!
- తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్!!



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** రాష్ట్రంలో సబ్బండ వర్ణాల కోసం సామాజిక తెలంగాణ లక్ష్యంగా అధినేత్రి కవిత ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా జాగృతి అధ్యక్షులు కోదాటి శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రూపు సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం విస్మరించి ప్రచార అర్భటాలలో మునిగి తేలుతున్నాయ న్నారు. తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన రాజలేని పోరాటం చేస్తున్నామన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి బలపరిచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులను ప్రజలు గెలిపించడం శుభ పరిణమమన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో జాగృతి నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పెద్దపల్లి జిల్లాలో జాగృతి అభ్యర్థులు అధిక స్థానాల్లో విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 13 మండలాల్లో రిజర్వేషన్లకు అనుకూలంగా అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని స్థానిక నాయకులకు సూచించారు.అనంతరం సుల్తానాబాద్ కు చెందిన యువ న్యాయవాదులు కరుణాకర్,ప్రశాంత్ లు జాగృతి పార్టీలో చేరగా వారికీ జాగృతి కండువా కప్పి రూపు సింగ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయం కార్యదర్శి పోన్నమనేని బాలాజీ రావు, నాయకులు బొంగాని శంకరయ్య,సలేంద్ర కొమరయ్య,ఆవుల రాజేష్ యాదవ్, నిట్టూరి కవితరాజు,తదితరులు పాల్గొన్నారు.

# చాత్తాద శ్రీవైష్ణవ సంఘం జిల్లా శాఖకు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** చాత్తాద శ్రీవైష్ణవ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖకు 2026--2028 సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కృష్ణ దాస్యం ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో జరిగిన సమావేశంలో సభ్యుల సమక్షంలోనే పదవుల భర్తీ చేపట్టారు.జిల్లా అధ్యక్షుడిగా కొండపలకల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బండవరం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బండవరం నరసింహమూర్తి, ఉపాధ్యక్షురాలిగా నేరేడుకొమ్మ సౌమ్య బాధ్యతలు స్వీకరించనున్నారు. సహాయ కార్యదర్శిగా ముప్పవరం వేణు, ఆర్థిక కార్యదర్శిగా త్రిదండపాణి శ్రీనివాస స్వామి, సాంప్రదాయ కార్యదర్శిగా బండవరం శ్రీనివాస్ ఎంపికయ్యారు. ప్రచార కార్యదర్శిగా నేరేడుకొమ్మ వెంకన్నను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా నేరేడుకొమ్మ అభిలాష్, బండవరం నవీన్, తిరునగరి నిరంజన్‌లను నియమించారు.అధ్యక్షుడిగా గరిమిల్ల శ్రీనివాస్, సలహాదారులుగా బండవరం సుమన్, సింహాచలం రత్నాకర్, గరిమిల్ల వెంకటేశ్వర్లు, బండవరం సత్యనారాయణలను నియమించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కృష్ణ దాస్యం మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణ, సంప్రదాయాల ప్రాచుర్యానికి నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సభ్యుల ఐక్యతే సంఘ బలోపేతానికి దారితీస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు, పెద్దలు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలి!!

## సర్పంచ్ దీకొండ భూమేష్!!

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) :** ప్రజల ఆరోగ్యాలపై వైద్య సిబ్బంది శ్రద్ధ వహించి వారిని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఐత్రాజు పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ సూచించారు.శుక్రవారం ఐత్రాజు పల్లి సబ్ సెంటర్లో జరిగిన జన ఆరోగ్య సమితి, సమావేశానికి హాజరై సర్పంచ్ దీకొండ భూమేష్ మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా, చర్యలు తీసుకోవాలని,బిపి షుగర్ తదితర వ్యాధులపై, ప్రజలకు తెలిపి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు పోచంపల్లి చిన్నయ్య జూపల్లి తిరుమలరావు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఉదయ్ కుమార్ ఏఎన్ఎంలు షబానా భూలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్లు పోచంపల్లి చిన్నయ్య,జూపల్లి తిరుమలరావు తో పాటు మెడికల్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ ను వైద్య సిబ్బందిని సర్పంచ్ దీకొండ భూమేష్ ఘనంగా శాలువతో సత్కరించారు.





## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే.

**ముత్తారం ఫిబ్రవరి 20(జనంసాక్షి)**

ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బొల్లం శ్రీనివాస్ కూతురు అక్షయ-ప్రవీణ్ నూతన వదువువరుల వివాహం శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ వివాహహోత్సవానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ హాజరై వదువరులను ఆశీర్వదించారు. కొత్త దంపతులు ఒక్కరినొక్కరు అనున్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కూరాకుల ఓదెలు,సంతోష్ తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు

**రుద్రంగి ఫిబ్రవరి 20 (జనం సాక్షి)**

రుద్రంగి మండలకేంద్రంలోని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహా శివరాత్రి వేడుకలు ముగిసిన సందర్భంగా శ్రీ బద్ది పోచమ్మ తల్లికి కుల సంఘల తరపున ఒక్కో బోనాన్ని బద్ది పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులు చెల్లించారు. శుక్రవారం రోజున డప్పు చప్పుళ్లతో కళాకారుల నృత్యాలతో గ్రామస్థులందరు సంఘానికి ఒక బోనం చొప్పున బద్ది పోచమ్మ తల్లికి సమర్పించారు. శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో పాటు బద్ది పోచమ్మ తల్లీ ఆశీస్సులు కూడా ప్రజలపై ఉండాలని బోనాలు సమర్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కుల సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్.. ఉపవాస దీక్షలు ప్రారంభం..

**ముస్తాబాద్ ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**

హైదరాబాద్‌లోని చార్మినార్, మక్కా మసీదు ప్రాంతాల్లో ఫిబ్రవరి 18 బుధవారం సాయంత్రం 7:30కి నెలవంక స్పష్టంగా కనిపించింది. అందువల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రంజాన్ పండుగ ప్రారంభమైంది. ముస్లిం సోదర సోదరీ మణులు 'చాంద్ ముబారక్' అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. నేటి నుంచి రంజాన్ అని.. సదర్ మజ్లిస్ ఉలమా-ఎ-దక్కన్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చంద్రవంక వీక్షణ కమిటీలు అధికారికంగా నిర్ధారించాయి. సౌదీ అరేబియాలో ఫిబ్రవరి 18 నుంచి రంజాన్ మొదలైనా, భారతదేశంలో సాంప్రదాయం ప్రకారం ఒక రోజు ఆలస్యంగా ఫిబ్రవరి 19 నుంచి ఉపవాసాలు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి నెలలో రంజాన్ రావడం అనేది.. 33 ఏళ్ల తర్వాత మొదటిసారి. చివరిసారిగా 1993 ఫిబ్రవరి 23న వచ్చింది. ఈ సంవత్సరం శీతాకాలం చివరి భాగం నుంచి వేసవి ప్రారంభం వరకు ఉపవాసాలు చేస్తారు. అంటే.. మొదట్లో ఈజీగానే ఉన్నా.. చివర్లో కష్టం అవు తుంది. ఎండ వేడి వల్ల ఉపవాసం సవాలుగా మారుతుంది. హైదరాబాద్‌లో మొదటి రోజు ఉపవాస సమయం సుమారు 12 గంటల 40 నిమిషాలు మాత్రమే (అతి తక్కువ). మార్చి 19న అత్యధికంగా 13 గంటల 21 నిమిషాలు ఉం టుంది. అందువల్ల ఆ రోజు చాలా శ్రమ, అలసట ఉండొచ్చు. రంజాన్ ప్రత్యేకత, పవిత్రత. ఇస్లామిక్ చంద్ర క్యాలెండర్‌లో 9వ నెలను రంజాన్‌గా చెబుతారు. ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్. భూమి మీద మానవాళి కోసం అవతరించింది. ఉపవాసం అనే దాన్ని రోజా లేదా సౌమ్ అని కూడా అంటారు. ఇది ఇస్లాం ఐదు స్తంభాల్లో ఒకటి. ఇది ఆత్మను శుద్ధి చేస్తుంది. స్వీయ నియంత్రణ ఉండేలా చేస్తుంది. దాతృత్వం, భక్తిని పెంపొందిస్తుంది. అందుకే ఈ నెలలో ముస్లింలు దాన ధర్మాలు ఎక్కువగా చేస్తారు. అల్లాహ్ సంతోషం కోసం ఆకలి, దప్పికను సహిస్తారు. కఠిన ఉపవాస దీక్ష చేస్తారు. మిగతా నెలల్లో కంటే. ఈ నెలలో పాపాల నుంచి మరింత ఎక్కువ దూరంగా ఉంటారు. ఈ నెలలో చేసే ఏ చిన్న



మంచి పని అయినా వేల రెట్లు పుణ్యం తెస్తుందని విశ్వాసం. ముఖ్యంగా లైలతుల్ ఖదర్ అనే అదృష్ట రాత్రి ఈ నెలలోనే వస్తుంది. ఇది ఒక్క రాత్రి ఇబాదత్. వేల నెలలకు సమానంగా భావిస్తారు. ఉపవాస దీక్షలు - నియమాలు, విధానాలు. సెహ్రి (సహూర్): తెల్లవారుజామున (సూర్యోదయానికి ముందు)భోజనం చేస్తారు. హనఫీ మధహబ్ ప్రకారంబి బిహైదరాబాద్‌లో ఫిబ్రవరి 19న సెహ్రి సమయం సుమారు ఉదయం 5:35-5:42 మధ్య ఉంది. ఇఫ్తార్: సూర్యాస్తమయం తర్వాత విరామంలో ఇఫ్తార్ విందు ఉంటుంది. ఫిబ్రవరి 19న హైదరాబాద్‌లో ఇఫ్తార్ సుమారు సాయంత్రం 6:20-6:25 మధ్య ఉంది. తేదీల వారీగా మారుతుంది. ఉపవాస సమయంలో ఏమీ తినరు, తాగరు. కనీసం నీరు.కూడా తాగరు. ధూమపానం,మద్యపానం, సంభోగాన్ని.పూర్తిగా నిషేధిస్తారు. అబద్ధాలు,చెడు మాటలు చెప్పరు. కోపాన్ని పూర్తిగా నియంత్రించుకుంటారు. తరావీహ్ నమాజు రాత్రి ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయి. ఖురాన్ పూర్తి పఠనం జరుగుతుంది. హైదరాబాద్ మసీదుల్లో భారీగా జరుగుతున్నాయి.

**రంజాన్ విశేషాలు**

పేదలకు సహారి భోజనాలు, ఇఫ్తార్ విందులు, హలీం, ఖుబూబ్, ఖజూర్ వంటి వంటకాలు ప్రత్యేకంగా వండుతారు. హైదరాబాద్ పాతబస్తీలో షాపింగ్ రష్ ఉంటుంది. దుకాణాలు రాత్రి తెరచి ఉంటాయి. ఉదయం 5 వరకు తెరిచి ఉంటాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ సదుపాయాలు తెలంగాణ సర్కారు.. ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు రంజాన్ మాసం పూర్తి గంట ముందు ఇంటికి వెళ్లే అనుమతి ఇచ్చింది. అంటే ఫిబ్రవరి 19 నుంచి మార్చి 20 వరకు సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా సమానమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. రైల్వేస్టేషన్లు, హాస్టళ్లలో ఉచిత ఇఫ్తార్-సహారి సౌకర్యాలు ఉన్నాయి. జకాత్, దానధర్మాలు. రంజాన్ సందర్భంగా ముస్లింలు తమ సంపాదనలో 2.5 శాతాన్ని జకాత్ ఇస్తారు. ఈ నెలలో దానాలు వేల రెట్లు పుణ్యందా భావిస్తారు. పేదలు, అనాథలు, విద్యార్థులకు సహాయం చేయడం ఈ నెలలో ప్రత్యేకం.

**ఎవరికి ఉపవాసం నిషేధం**

గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, రోగులు, ప్రయాణికులు, పిల్లలకు ఉపవాసం సాధారణంగా నిషేధంగా ఉంటుంది. వీరు తర్వాత ఖజా చేయాలి అంటారు. రంజాన్ ముగిసి షవ్వాల్ 1న ఈద్ ఉల్ ఫితర్ ఉంటుంది. ఇది మార్చి 20న రావచ్చు. అల్లాహ్ అందరికీ ఈ పవిత్ర మాసాన్ని ఆరోగ్యంగా, భక్తితో పూర్తి చేసే అవకాశం ఇవ్వాలి.

**రంజాన్ ముబారక్**

# పేదల సొంతింటి కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి

### సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్‌రెడ్డి

**గంభీరావుపేట ఫిబ్రవరి 20(జనంసాక్షి);**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల నెర వేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారం భోత్సవానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి. విచ్చేసి రెండు ఇందిరమ్మ ఇండ్లను కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకు లు అధికారులు. కలిసి ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలకు గుడుగుడ్డు అని నినాదంతో ప్రజా సంక్షేమ పథకాల తో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతూ ప్రజా పథకాలకు ప్రజలందరూ అండగా ఉండాలని చెప్పి కోరుకుంటూ సిరిసిల్ల



నియోజకవర్గంలో మొదటి దశలో3500 ఇండ్లకు సొంత స్థలం ఉన్నవారికి ఇచ్చే మే నెలలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తుందని స్థలం లేని వారు కూడా ప్రభుత్వం స్థలం ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి పేదల సం౦ తింటి కల నెరవేరుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మండ్లు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోగు సురేష్. యూత్ అధ్యక్షులు గంగి స్వామి. గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్. ఎంపీడీవో రాజేం దర్. ఇందిరమ్మ ఇండ్ల ఏఈ భవ్య. చంద్రం. నరేష్ ఇంద్రమ్మ కమిటీ సభ్యులు చంద్రకళ. నాగార్జున. అబ్ర వేణి రాజు కొమ్ము మహేష్. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు

**బోధన్, ఫిబ్రవరి 20 ( జనంసాక్షి ) :**

బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డిని శుక్రవారం బోధన్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువకులు గజమాలతో ఘన సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, కాంగ్రెస్ ఐకాన్ అల్లె రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్, రఫీ, నరేష్ గౌడ్, విశ్వనాథ్, మాజీ ఎంపిటిసి శివ, ఎడపల్లి ఫరాన్, ప్రభాకర్, ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణవేణి వికాస్‌లో ఫేర్వెల్-డే..

- ద్యాన్సులతో హోరెత్తించిన విద్యార్థులు..
- క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు..
- రామగుండం మేయర్ మహంకాళి స్వామి..







**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక ఆర్కే గార్డెన్స్ వేదికగా కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్-డే వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యే భవిష్యత్తుకు పునాది అని, లక్ష్య సాధనలో విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో గౌరవ అతిథులుగా కార్పొరేటర్లు సాగి సంతోష్‌కుమార్,ధూళికట్ట సతీష్, గట్ల రమేష్, ముస్తఫా,నాయకులు దాసరి విజయ్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ నాగండ్ల రవికుమార్,డైరెక్టర్ జమున అధ్యక్షతన జరిగిన ఈ సభలో వారు మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా సినీ గీతాలకు వేసిన ద్యాన్సులు సభికులను ఎంతగానో అలరించాయి. రంగురంగుల దుస్తుల్లో విద్యార్థులు ద్యాన్సులతో వేదికను హోరెత్తించగా, కేరింతలతో ఆర్కే గార్డెన్స్ మార్మోగిపోయింది. జూనియర్లు తమ సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుక విద్యార్థుల జీవితంలో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మేయర్, కళాశాల యాజమాన్యం ఆకాంక్షించారు. అధిక సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది సమక్షంలో ఈ వార్షిక వీడ్కోలు వేడుక అత్యంత కోలాహలంగా ముగిసింది.

సింగరేణి పరిశ్రమ పరిరక్షణకు

# కార్మికులు ఉద్యమించాలి..

## బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య..

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు సైన్యంతో సమానమని, సంస్థను కంటికి రెప్పలాగా కాపాడుకొనుటకు చైతన్యం కావాలని తెలిపారు. జాతీయ సంపద కొరకు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. దేశ ప్రగతికి భూగర్భం నుండి వచ్చే సంపదను రాష్ట్ర ప్రభుత్వ కుట్రలతోటి ద్వంద వైఖరి విధానం వలన కొంగుబంగారమైన సింగరేణి పరిశ్రమ నిర్వీర్యం చేసే కుట్రను నిలిపివేయాలని డిమాండ్ చేసినారు. సింగరేణి ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య,నీలం శ్రీనివాస్, మేడ అజయ్ కుమార్, సిద్ధం నరసయ్య, బంగారి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ క్యాలెండర్ ఆవిష్కరణ..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతులమీదగా ఎన్‌హెచ్‌ఆర్‌సి క్యాలెండర్ ఆవిష్కరించారు. అదే విధంగా ఏసీపీ, సింగరేణి ఆర్‌జీ-1 జీఎం చేతులమీదుగా కూడా క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య మాట్లాడుతూ ప్రజల హక్కులు..కార్మికులకు రావలసిన హక్కులు.. ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని..ఎక్కడ అన్యాయాలు..అక్రమాలు జరిగిన ఎన్‌ఎచ్‌ఆర్ దృష్టికి తీసుకొని పరిష్కరిస్తామన్నారు. మా దృష్టికి వస్తే తప్పకుండా పరిష్కరిస్తామని చెప్పారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులు అందరికీ అందాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఇంజం సాంబశివరావు, జిల్లా అధ్యక్షులు ఎజ్జ రాజయ్య,అధికార ప్రతినిధి ఏ.బాపురెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాసు, జిల్లా సలహాదారులు ముక్కెర రాజేశం, జిల్లా ప్రచార కార్యదర్శి తాటిపాముల రాజ్యలక్ష్మి, జిల్లా నాయకురాలు ఆరెపల్లి శ్రీదేవి, రామగుండం నగర అధ్యక్షులు నూనెటి రామకృష్ణ, టి.శ్రీనివాస్, మీడియా కన్వీనర్ ప్రదీప్‌కుమార్, నాయకులు ఎండి హైమద్,తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లు సృష్టించిన బాల్క సుమన్‌కు

# వత్తాసు పలుకుడేంది..

### - కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అల్లర్లు సృష్టిస్తే మందలించాల్సిందిపోయి ఆయనకు ఆ పార్టీ నాయకులు వత్తాసు పలకడమేందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.మల్లికార్జున్ ప్రశ్నించారు. గురువారం గోదావరిఖనిలో ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతియుత వాతావరణంతో ఉన్న క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, ఆయన అనుచరులు కలిసి ఆఫీస్‌లోకి వెళుతున్న రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెహికిల్స్ పై ట్రాఫిక్ డివైదర్ కోన్,రాళ్ళు విసిరి దాడి చేయడం ప్రజాస్వామ్యంలో మాయని మచ్చగా మారిందన్నారు. మంత్రి, ఎంపీతో పాటు పలువురు పోలీసులపై రాళ్ళ దాడి చేసిన బాల్క సుమన్, ఆయన అనుచరులను చట్టపరంగా పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తే ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ లీడర్లు అవగాహన లేక విమర్శలు చేస్తున్నారని, ఇది సరైంది కాదన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికను పథకం ప్రకారమే అల్లర్లు సృష్టించి అడ్డుకున్న బాల్క సుమన్ సానుభూతి పొందేందుకు బంద్ కు పిలుపునిచ్చినా క్యాతనపల్లి ప్రాంత ప్రజలెవరు స్పందించలేదని, బీఆర్ఎస్ వాళ్ళిచ్చిన బంద్ విఫలమైందన్నారు. ఇక మీదట మంత్రి వివేక్ వెంకటస్వామిపై, ఎంపీ గడ్డం వంశీకృష్ణపై, కాంగ్రెస్ లీడర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసినా, లేనిపోని ఆరోపణలు చేసినా కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని మల్లికార్జున్ హెచ్చరించారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కుటుంబ సభ్యులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

**శ్రీకాళహస్తిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు చేశారు. కుటుంబ సభ్యులు..రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

# కొనసాగుతున్న న్యాయ వాదుల దీక్షలు..

### - 9వ రోజుకు చేరిన దీక్షలు..
### - కోర్టుకు హాజరైన ఏసీపీ, సీఐ, గన్ మ్యాన్..
### - కేసు మార్చి 2కు వాయిదా ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఈ నెల 10 న గోదావరిఖని కి చెందిన న్యాయవాది మార్క్యాపురి తిలక్ పై దాడి చేసిన గన్ మెన్ ,న్యాయవాదులను దూషించిన వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి చర్యలను నిరసిస్తూ ఖని బార్ అసోసియేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 9 వ రోజుకు చేరుకున్నాయి. ఈ నిరసనతో గోదావరిఖనిలోని 3 మున్సిఫ్ కోర్ట్ లు ,సీనియర్ సివిల్ జడ్జి అదనపు జిల్లా న్యాయస్థానం లో కోర్ట్ కార్య కలాపాలు నిలిచిపోయాయి. గన్ మెన్ ప్రవీణ్,సీఐ ఇంద్రసేనారెడ్డి ల పై గోదావరిఖని లో ని మున్సిఫ్ కోర్ట్ లో పోలీస్ బాధిత న్యాయవాది తిలక్ దాఖలు చెసీన ప్రైవేట్ కంప్లెయింట్ కేసులో సీఐ ఇంద్రసేన రెడ్డి,గన్ మెన్ ప్రవీణ్ తో పాటు రిపోర్ట్ కోసం ఖని ఏసీపీ మడత రమేష్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వా ఎదుట హాజరయ్యారు. అయితే తమకు కేసు విషయం లో వివరణ కు 3 వారాల సమయం కావాలని పోలీస్ లు కోరగా న్యాయమూర్తి కేసు ను మార్చ్ 2 కు వాయిదా వేశారు.

ఉదృతమవుతున్న న్యాయవాదుల పోరాటం..
న్యాయం కోసం న్యాయవాదులు తగ్గేదే లేదంటూ రోడ్ ఎక్కి నిరసన తెలపటం తో న్యాయవాదుల పోరాటం మరింత ఉద్ధృతమయ్యే అవకాశం ఉంది. ఓ వైపు సీఐ చర్యలను నిరసిస్తూ నేరుగా సీపీ కి పిర్యాదు చేసిన ఎలాంటి చర్య తీసుకోక పోవటం తో రానున్న రోజుల్లో పోరాటం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. ఐతే న్యాయవాదుల నిరసన తో ఏసీపీ మడత రమేష్ జోక్యం చేసుకొని న్యాయమూర్తుల తో సమావేశం నిర్వహించి దాడి వివరాలతో పాటు జరుగుతున్న పరిణామాలపై వివరాలు సేకరించారు. ఐతే న్యాయవాదులు సర్వ సభ్య సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

# చిన్నారిని కొట్టిన అంగన్వాడీ టీచర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి విద్వాన్ష్ (3) అనే అంగన్వాడీ విద్యార్థినిని అంగన్వాడీ టీచర్ సల్వాని రాణి కులం పేరుతో దూషించి కొట్టినట్లు చిన్నారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి శుక్రవారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుకోడానికి వెళ్లిన విద్వాన్ష్‌ను వారం రోజుల క్రితం అంగన్వాడీ టీచర్ రాణి అకారణంగా కొట్టడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించి నిందితురాలిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు.